నమస్తే తెలంగాణ

నిర్మల్

వాతావరణం
గరిష్ఠం 30.5°
కనిష్ఠం 6.5°

మంగళవారం 2, జనవరి 2018 ntnews.com ntnirmal.com పేజీలు : 16



సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి అల్లోల

హ్యాపీ న్యూ ఇయర్

కొత్త సంవత్సరం సందర్భంగా రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సోమవారం ఉదయం సీఎం కేసీఆర్‌ను కలిశారు. ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



డీలర్లకు పీవోఎస్ యంత్రాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు (ఫైల్)

ఎరువు @ పీవోఎస్..!

- డీలర్ల మోసాలకు చెక్
- ఎరువుల కొనుగోళ్లకు ఆధార్ లంకె
- కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారుల ఆగడాలు ఇక చెల్లవ్..
- జిల్లాకు చేరుకున్న 120 పీవోఎస్ యంత్రాలు...
- నేటి నుంచి అమలు



అన్నదాతకు దన్నుగా నిలిచేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఎరువుల అక్రమాలకు చెక్ పెడుతోంది. నేటి నుంచి ఎరువుల లెక్క పక్కాగా ఉండబోతున్నది. ఎక్కడ అక్రమం జరిగినా క్షణాల్లో వ్యాపారుల బండారం బయటపడుతుంది. రైతులు పొందే ఎరువులకు ఆధార్ లంకె పెట్టడం... దాని వివరాలు నిక్షిప్తం చేసేందుకు ప్రభుత్వం పీవోఎస్ (పాయింట్ ఆఫ్ సేల్) యంత్రాలను ఎరువుల డీలర్లకు అందజేసింది. దీన్ని అతిక్రమిస్తే అప్పటికప్పుడే సంబంధిత ఎరువుల దుకాణం లేదా డీలర్ల లైసెన్సును రద్దు చేసే అధికారం జిల్లా వ్యవసాయశాఖ అధికారులకు ప్రభుత్వం కల్పించింది. దీంతో ఎరువుల అక్రమ రవాణా, అక్రమ వినియోగం, బ్లాక్‌మార్కెట్లో దాచిపెట్టడం వంటి చర్యలకు కళ్లెం పడనుంది.

-నిర్మల్ / నమస్తే తెలంగాణ

వివరాలు 3లో...

ఇంటింటా 'సౌభాగ్య'ం

- ప్రతి పేదవాడి ఇంట్లో విద్యుత్తు వెలుగులు
- సౌభాగ్య యోజనతో ఉచిత కనెక్షన్
- జిల్లాలో 650 కరెంటు లేని గృహాలు గుర్తింపు

12

కొత్త కొత్తగా..

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- కిక్కిరిసిన ఆలయాలు ▪ భక్తుల ప్రత్యేక పూజలు
- పలు దేవాస్థానాల్లో అన్నదానం

లోపలి పేజీల్లో..



బాసరలో అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



3 'కోటి' తాగేశారు!

- నూతన సంవత్సర వేడుకల్లో జోరుగా మద్యం విక్రయాలు
- ఒక్కరోజులో ఆబ్కారీ శాఖకు రూ.కోటి ఆదాయం
- అదే బాటలో కేక్‌లు, మాంసం విక్రయాలు
- జిల్లాలో ఆరు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. 2017 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2018 ఏడాదికి స్వాగతం పలికారు. ఈ సంబురాల్లో చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ పాల్గొన్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి స్వీటు షాపులు, బేకరీలు రద్దీగా మారాయి. మద్యం దుకాణాలు అర్ధరాత్రి వరకు మందుబాబులతో కిక్కిరిసి పోయాయి. దీంతో జిల్లాలో మద్యం విక్రయాలు జోరుగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా ఒక్క ఆదివారం రోజే ఆబ్కారీ శాఖకు కోటి రూపాయల ఆదాయం సమకూరింది. మందుబాబులు మస్తుగా తాగేశారు. డిసెంబర్ 31 ఆదివారం రావడంతో మార్కెట్ సందడిగా మారింది. జిల్లాలో మొత్తం 39 వైన్స్‌షాపులు, మూడు బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. ఇందులో రోజుకు సరాసరిగా ఒక్కో దుకాణంలో రూ. 2 నుంచి 3 లక్షల వరకు మద్యం విక్రయాలు జరుగగా, కొత్త సంవత్సర వేడుకల్లో రూ.4 నుంచి 5లక్షల వరకు విక్రయాలు జరిగినట్లు వ్యాపారులు తెలిపారు. అలాగే మటన్, చికెన్ షాపులతో పాటు బేకరీల్లో విక్రయాలు జోరుగా సాగాయి.

- నిర్మల్ క్రైం

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

నిర్మల్ టౌన్ : రైతులకు సోమవారం నుంచి 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలని ఆదేశించడంతోపాటు విద్యుత్తు ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్‌ను అందిస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై ఈ సంఘం జిల్లా అధ్యక్షుడు రేగుంట రాజేశ్వర్ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విద్యుత్‌ను 24గంటల పాటు రైతులకు అందిస్తామని చెప్పారు. 2018 ఏప్రిల్ నుంచి రావాల్సిన వేతన బకాయిలను ఇవ్వాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మున్నూరుకాపు కార్యవర్గం ఎన్నిక

పెంబి: మండల కేంద్రంలో సోమవారం మున్నూరుకాపు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు పుప్పాల బాపయ్య ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా పుప్పాల నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా సుతారి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల రమేశ్, కోశాధికారిగా ఐదు విజేందర్, సభ్యులుగా రాజన్న, ముత్తన్న, దాసన్న తదితరులు ఎన్నికయ్యారు.

నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

ఖానాపూర్: స్థానిక విద్యానగర్ వాటర్ ట్యాంకు ఏరియాలో ప్రభుత్వం రూ. కోటితో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంగళవారం ఉదయం ప్రారంభించనున్నట్లు ఆర్‌అండ్‌బీ ఏఈ భీంసింగ్ తెలిపారు. స్థానిక శాసన సభ్యురాలు అజ్మీరా రేఖానాయక్ ఈ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

సర్వర్ డౌన్‌తో ఆగిన పింఛన్ల పంపిణీ



ఎంపీపీతో గోడు వెళ్లబోసుకుంటున్న లబ్ధిదారులు

ఖానాపూర్: డిసెంబర్ నెల గడిచిపోయినప్పటికి తమకు ఇంతవరకు ఆసరా పింఛన్ డబ్బులు అందలేదని పలువురు ఆసరా లబ్ధిదారులు ఎంపీపీకి విన్నవించారు. సోమవారం వారంతా ఖానాపూర్ ఎంపీపీ కార్యాలయానికి వచ్చి పింఛన్ డబ్బుల గురించి ఎంపీపీ ఆకుల శోభారాణికి తమ గోడువెళ్లబోసుకున్నారు. ఖానాపూర్ పోస్ట్‌మాస్టర్‌ను పిలిపించి పింఛన్ల పంపిణిలో ఎందుకు జాప్యం జరుతోందని ఎంపీపీ ప్రశ్నించారు. నాలుగు వేల మందికి పింఛన్లు ఇవ్వాల్సి ఉందని, బ్యాంకులో డబ్బులు లేక కొంత ఆలస్యం అవుతుంటే, రెండు రోజులుగా సర్వర్ డౌన్ కావడంతో బట్వాడా నిలిచిపోయిందని పోస్ట్ మాస్టర్ వివరణ ఇచ్చారు. మంగళవారం సర్వర్ బాగవుతుందని, అప్పుడు పింఛన్లు ఇస్తామని తెలిపారు. ఖానాపూర్‌లో లబ్ధిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున పల్లెల్లోని బయో మిషన్లను తెప్పించి ఎంపీపీ కార్యాలయంలో అదనపు కౌంటర్లు తెరిచి అందరికీ పింఛన్లు ఇవ్వాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆకుల శ్రీనివాస్, ఎంపీడీవో విలాస్‌గౌడ్, ఈవోపీఆర్డీ చిక్యాల రత్నాకర్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టును ఢీకొని దగ్ధమైన కారు



చెట్టును ఢీకొని కాలిపోతున్న మారుతి వేగనార్ కారు

- శబరిమలకు వెళ్తుండగా ..
- అయ్యప్ప భక్తులకు తృటిలో తప్పిన ప్రమాదం
- ప్రమాదంలో పలువురికి గాయాలు

ఖానాపూర్: ఖానాపూర్ సమీపంలో సోమవారం సాయంత్రం అపశృతి చోటు చేసుకుంది. నిర్మల్ నుంచి శబరిమల అయ్యప్ప స్వామి దర్శం కోసం ఐదుగురు అయ్యప్ప స్వాముల బృందం మారుతి వెగనార్‌లో వరంగల్‌కు బయలుదేరింది. రాత్రి 10.30 గంటలకు వరంగల్ నుంచి చెంగనూర్‌కు రైలులో వెళ్లడానికి కారులో బయలు దేరారు. ఖానాపూర్‌కు సమీపానికి రాగానే వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టగా కారులో మంటలు వ్యాపించాయి. అయ్యప్ప స్వాములు హుటాహుటిన వాహనం నుంచి బయటకు రావడంతో గాయాలతో బయటపడ్డారు. స్థానికులు గమనించి వారిని 108 అంబులెన్సుల్లో ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించి ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం నిర్మల్‌కు తరలించారు. ఈ ప్రమాదంలో అయ్యప్పస్వాములు గజేందర్, రవికుమార్, సంజీవ్, శ్రీకాంత్, రవీందర్ గాయపడ్డారు.స్థానిక అయ్యప్ప ఆలయ గురుస్వామి శ్రీపిసుపాటి వెంకట పాపారావు, ఎంపీపీ ఆకుల శోభారాణి, మాజీ సర్పంచి ఆకుల శ్రీనివాస్, గురుస్వాములు కొత్తపెల్లి సురేశ్‌కుమార్, కారింగుల కిషన్, శెట్టి శ్యాంమోహన్‌రావు, ఎండీ జహీర్, సతీష్, శోభన్ వైద్యసేవల్లో సహకరించారు. ఘటనా స్థలాన్ని సీఐ ఆకుల అశోక్, ఎస్సై వినయ్ సందర్శించి కేసు నమోదు చేశారు.





ప్రమాదంలో గాయపడ్డ అయ్యప్ప భక్తులు

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి



మర్రిచరణ్ మృతదేహం

సారంగాపూర్: మండలంలోని వంజర్ గ్రామానికి చెందిన మర్రి చరణ్ (15) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మోటర్ సైకిల్‌పై మర్రి చరణ్, అతడి సోదరులు లక్ష్మణ్, చందు కలిసి ఆదివారం చికెన్ తేవడానికి బీరవెల్లి గ్రామానికి వెళ్లారు. చికెన్ తీసుకొని వంజర్ గ్రామానికి తిరిగి వెళ్తుండగా వ్యవసాయ పనులు ముగించుకొని ఎడ్లను తీసుకొని బీరవెల్లి గ్రామానికి వెళ్తున్న మస్కూరి భోజన్నను ఢీకొట్టారు. ఈ ఘటనలో మర్రి చరణ్, లక్ష్మణ్, చందు, భోజన్నకు గాయాలయ్యాయి. చికిత్స కోసం వీరిని హుటాహుటిన నిర్మల్ ఏరియా దవాఖానకు తరలించారు. చరణ్ పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్‌కు తరలిస్తుడంగా మార్గమధ్యలో పెర్కిట్ వద్ద మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

ఖానాపూర్‌లో ఘనంగా మహర్ రెజిమెంట్ దినోత్సవం



ఖానాపూర్‌లో మాట్లాడుతున్న సర్పంచి సత్యనారాయణ

ఖానాపూర్: స్థానిక ఆర్‌అండ్‌బీ విశ్రాంతి గృహంలో సోమవారం మహర్ రెజిమెంట్ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచి నేరెళ్ల సత్యనారాయణ మాట్లాడుతూ మహారాష్ట్రలోని పూనే జిల్లా భీమకోరేగాంలో 500 మంది మహర్ సైన్యం, పేష్వా బ్రాహ్మణుల ఆధిపత్యంపై జనవరి 1, 1818లో మహర్‌లు పోరాటం చేసి వారిని ఓడించి వారి రాజ్యాన్ని ఆక్రమించుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇది జరిగి నేటికి 200 సంవత్సరాలైందదన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలోఏఎంసీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, నాయకులు కొండాడి గంగారావ్, తాళ్లపెల్లి రాజగంగన్న, దాసరి నర్సయ్య, జన్నారపు శంకర్, దాసరి రాజేశ్వర్, గొర్రె గంగాధర్, మద్దెల ముత్యం, నేత శ్యాం, దాసరి రాజన్న, మగ్గిడి సురేశ్, మ్యాదరి రాజేశ్వర్, అనంతుల తిరుపతి, అంబేద్కర్, దిలీప్, నల్ల రంజిత్, సూదం చంద్రహాస్, జి. లింగేశ్, ఇందూరు నేత, జన్నారపు రమేశ్, ద్వావత్ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాని పూలమాల వేస్తున్న నాయకులు

బీఎస్పీ ఆధ్వర్యంలో విజయోత్సవాలు

నిర్మల్ టౌన్: బహుజన సమాజ్‌వాద్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వద్ద కోరేగావ్ విజయోత్సవ దినాన్ని సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవొళ్ల గంగాధర్ మాట్లాడుతూ కోరేగావ్ గ్రామంలో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదురించిన దళితుల ఐక్య ఉద్యమానికి నిదర్శనంగా ఈ వియోజత్సవాన్ని జరిపినట్లు వివరించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు బోర ముత్యం, బాబురావు, రాజేశ్వర్, అశోక్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

'108'లో ప్రసవం



శిశువుతో ఈఎన్‌టీ నగేశ్

ఖానాపూర్: ఖానాపూర్ మండలం బావాపూర్ (ఆర్) గ్రామానికి చెందిన పటేల్ లక్ష్మి పురిటి నొప్పులతో బాధపడుతుండగా సోమవారం 108 అంబులెన్స్‌లో ప్రసవం కోసం ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలిస్తున్నారు. లక్ష్మి ప్రసవేదన భరించలేక పోవడంతో మార్గ మధ్యలోనే అంబులెన్స్‌ను ఆపి ఈఎన్‌టీ నగేశ్ ఆమెకు సుఖ ప్రసవం చేశారు. లక్ష్మి పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చారు. తల్లీ కూతురు క్షేమంగా ఉన్నారు. పైలట్ వసంత్ నాయక్ ఉన్నారు. లక్ష్మిని ఖానాపూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వారికి సిబ్బంది షఫీనా సుల్తానా, విజయలక్ష్మి చికిత్స చేశారు. 108 సిబ్బందికి లక్ష్మి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సాకెరలో విద్యుదాఘాతంతో పత్తి దగ్ధం

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : మండలంలోని సాకెర(ఎం)లో సోమవారం ఉదయం విత్యుదాఘాతంతో పత్తి దగ్ధమైంది. యజమాని లాల్‌సింగ్ కథనం ప్రకారం...సాకెరలోని ఆయన ఇంట్లో ఏరిన పత్తిని ఉంచి చేను పనుల్లో నిమగ్నమయ్యారు. ఇంటి నుంచి పొగలు వస్తుండడం గమనించిన స్థానికులు లాల్‌సింగ్‌కు సమాచారం అందించారు. వెంటనే కుటుంబీకులు వచ్చి చూసేసరికి మంటలు పెరిగాయి. ఉట్నూర్ ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగానే ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. పత్తిలోని కొంత భాగమే కాలిపోయిందని తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నిర్మల్ కల్చరల్ : ఎంఐఎం పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేసేందుకు అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు పార్టీ ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్, షాకీర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆయా వార్డులో సోమవారం ఎంఐఎం ఆధ్వర్యంలో పార్టీ ప్రచారాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పార్టీ ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాలను సందర్శించామన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు అజింబిన్‌యాహియా, రఫీ హైమద్ ఖురేషీ, మజర్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువు @ పీవోఎస్..!



పీవోఎస్ యంత్రాల వినియోగంపై డీలర్లకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు (ఫైల్)

నిర్మల్, నమస్తే తెలంగాణ: ఫర్టిలైజర్ల డీలర్ల ఆగడాలకు పీవోఎస్ యంత్రాలు ముకుతాడులా మారనున్నాయి. గతంలో ఫర్టిలైజర్ ఎవరికిపడితే వాళ్లకు ఇచ్చేది. దీంతో సబ్సిడీపై రైతులకు ఇచ్చే యూరియా, డీఏపీ వంటి ఎరువులు అనేకంగా పక్కాదారి పట్టేవి. దీంతో అసలైన రైతుకు ఎరువు దొరకక ఇబ్బంది పడేది. మరోవైపు సబ్సిడీ ఎరువు పక్కదారి పట్టి ప్రభుత్వ ఖజానాకు భారీ గండిపడేది. ఉదాహరణకు ఒక యూరియా బస్తా తయారు కావాలంటే సుమారు రూ.1000 ఖర్చవుతుంది. ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై ఆ యూరియా బస్తాను రూ. 295పై అందిస్తుంది. ఒక్క యూరియా బస్తా పక్కదారిపడితే ప్రభుత్వం ఏకంగా రూ. 705 నష్టపోవాల్సి వచ్చేది. ఇలా ఒక నిర్మల్ జిల్లాలో ఒక్క సీజన్‌లో లక్ష యూరియా బస్తాలు రైతులు వినియోగిస్తే రూ. 7కోట్ల మేర ప్రభుత్వ ఖజానాకు చిల్లు పడేది. ఇలాంటి అక్రమాలను దృష్టిలో ఉంచుకొని గతంలో నీమ్ కోటెడ్ యూరియాను పంపిణీ చేసినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమాలకు అడ్డుకట్ట పడలేదు. ఈ అక్రమాలకు విరుగుడుగా పీవోఎస్ యంత్రాలను అమలుల్లోకి తీసుకరావడం ఒక్కటే మార్గమమని గుర్తించిన ప్రభుత్వం ఎరువులు అమ్మే డీలర్లందరికీ ఈ యంత్రాలను అందజేస్తున్నది. ప్రభుత్వం నుంచి ఆయా ఫర్టిలైజర్ల డీలర్లకు ఎంత ఎరువు ఇస్తున్నది ముందుగానే సంబంధిత డీలర్ల వద్ద ఉండే పీవోఎస్‌లలో నిక్షిప్తమవుతుంది. తర్వాత రైతులు ఎరువులను కొనుగోలు చేస్తే ఆధార్‌కార్డు నెంబరు ప్రకారంగా డీలర్లు అమ్మవలసి ఉంటుంది. ఆ సమాచారం కూడా పీవోఎస్‌లో నమోదవుతుంది. అమ్మకాలు, కొనుగోళ్ల తర్వాత డీలర్ల వద్ద ఉండే ఎరువుల నిల్వల సమాచారం అప్పటికప్పుడే తెలిసిపోతుంది. దీంతో ఎరువుల అక్రమ తరలింపు దాదాపుగా జరగకుండా వ్యవసాయశాఖ నిరోధించేందుకు వీలు కలుగుతుంది.

బ్లాక్ మార్కెట్‌కు వెళ్లినా... సమాచారం తథ్యం

జిల్లావ్యాప్తంగా ఉన్న పీవోఎస్ యంత్రాలతో జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయం సాంకేతిక విభాగంలో ఉండే సర్వర్‌కు అనుసంధానం అయి ఉంటుంది. ఒకవేళ వ్యాపారులు స్టాక్ లేదని చెబితే... అధికారులు స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నోటిపై చేస్తారు. ఫలానా దుకాణాల్లో ఎరువుల స్టాక్ ఉందని అధికారులు వెంటనే ప్రకటిస్తారు. ఏరోజుకా రోజు జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో ఎరువుల నిల్వల సమాచారం పీవోఎస్‌ల ద్వారా వెల్లడవుతుంది. కొన్ని సందర్భాల్లో ఎక్కువ ధరలతో ఎరువులను అమ్ముతూ రైతులను మోసం చేసే పరిస్థితులు తలెత్తేవి. పీవోఎస్‌లతో ఏ ధరతో ఎరువులను అమ్ముతున్నారో ఆ ధర యంత్రంపై స్పష్టంగా కన్పిస్తుంది. ఎరువుల కొనుగోళ్ల బిల్లులు పీవోఎస్ యంత్రం ద్వారానే ఫర్టిలైజర్ వ్యాపారులు రైతులకు ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో రైతులకు ఎక్కువ ధరలతో అమ్మి మోసం చేయడానికి అవకాశం లేకుండా పోతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పీవోఎస్ విధానం వచ్చే జనవరివ నుంచి అమల్లోకి వచ్చినందున జిల్లావ్యాప్తంగా వ్యాపారులు, రైతులకు అధికారులు శిక్షణను ఇస్తున్నారు.

జిల్లాకు చేరుకున్న పీవోఎస్ యంత్రాలు....

పాయింట్ ఆఫ్ సేల్ యంత్రాలతో త్వరలోనే ఎరువుల అమ్మకాలు ప్రారంభంకానున్నాయి. జిల్లాలో 267 ఎరువుల దుకాణాలున్నాయి. ప్రస్తుతం జిల్లాకు 120 పీవోఎస్ యంత్రాలు చేరుకున్నాయి. ఇప్పటికే కొన్ని ఫర్టిలైజర్ దుకాణాలకు వ్యవసాయశాఖ అధికారులు పంపిణీ చేశారు. మరికొన్ని పంపిణీ దశలో ఉన్నాయి. వచ్చే రెండు రోజుల్లో మిగతా 147 పీవోఎస్ యంత్రాలు జిల్లాకు రానున్నాయి. ఇకపై కొత్తగా ఫర్టిలైజర్ దుకాణం తెరువాలంటే వ్యవసాయశాఖ అనుమతితో పాటే పీవోఎస్ యంత్రాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. పీవోఎస్ యంత్రాల నిర్వహణతో పాటు అమ్మకాలు, కొనుగోళ్లు, నిల్వల విషయంపై జిల్లా వ్యవసాయశాఖ అధికారులు సంబంధిత డీలర్లకు అవగాహన కల్పించారు. పీవోఎస్‌ల ద్వారా ఎరువులు అమ్ముతున్నందున రైతులు ఆధార్‌కార్డు లేకుండా దుకాణాలకు వెళ్లవద్దని గ్రామాల్లో వ్యవసాయ విస్తరణాధికారులు రైతులకు విస్తృత ప్రచారం చేస్తున్నారు. మండల, గ్రామస్థాయిలో వ్యవసాయశాఖ కొత్త ఎరువుల కొనుగోళ్ల విధానంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ఎరువుల అక్రమాలు జరగకుండా అరికట్టవచ్చని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

వ్యాపారులు, రైతులకు అవగాహన కల్పిస్తున్నాం..

పీవోఎస్ విధానం అమల్లోకి వస్తే వ్యాపారుల అక్రమాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడుతున్నది. రైతులు ఎరువుల కొనుగోళ్లకు కచ్చితంగా ఆధార్‌కార్డు తీసుకొని రావాలి. ఈ విషయంపై తమశాఖ క్షేత్రస్థాయి అధికారులతో గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాం.ఈ నెల నుంచి కచ్చితంగా పీఓఎస్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరుగాలి. ఎరువుల నిల్వల సమాచారం జిల్లావ్యాప్తంగా ఉన్న ఎరువుల దుకాణాల పీవోఎస్‌లతో జిల్లా కేంద్రంలోని తమ వ్యవసాయ సాంకేతిక కార్యాలయానికి సర్వర్ అనుసంధానం చేస్తాం. దీంతో ఎట్టిపరిస్థితుల్లోనూ ఎరువుల పక్కదారి అనేది ఉండదు. నిజంగా ఎరువులు కావాల్సిన రైతులకు మాత్రమే అందజేసేందుకు వీలు కలుగుతుంది. రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కలెక్టర్ ఎం.ప్రశాంతి, జిల్లా వ్యవసాయాధికారి అమ్రేశ్ కుమార్ నేతృత్వంలో పీవోఎస్‌ల వినియోగాన్ని ప్రారంభించేందుకు జిల్లా వ్యవసాయశాఖ ఏర్పాట్లు చేస్తున్నది.

–మంగ్లారపు ప్రవీణ్‌కుమార్,
జిల్లా వ్యవసాయ సాంకేతిక అధికారి

‘కోటి’ తాగేశారు..



నిర్మల్ క్రైమ్ : జిల్లాలో నూతన సంవత్సర వేడుకలను యువత, చిన్నారులు పెద్దలు ఉత్సాహంగా జరుపుకొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఖానాపూర్, ముథోల్, భైంసా, బాసర, కడెం మండలాల్లో యువకులతో పాటు ఉద్యోగులు అన్నివర్గాల ప్రజలు న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. ఉదయం నుంచే వైన్స్‌ల్లో మందుబాబులు బారులు తీరారు. డిసెంబర్ 31 ఆదివారం రావడం, ఉద్యోగ, వ్యాపారస్తులకు సెలవు దినం కావడంతో మార్కెట్ సందడిగా మారింది. నూతన సంవత్సర వేడుకలకు వైన్సుల్లో స్టాక్‌కు నిల్వ ఉంచుకున్నారు. జిల్లా వ్యాప్తంగా మద్యం విక్రయాలు జోరుగా సాగాయి.

ఒక్క రోజు రూ.కోటి ఆదాయం

ఒక్కరోజే ఆబ్కారీ శాఖకు దాదాపుగా కోటి రూపాయల ఆదాయం వచ్చింది. జిల్లాలో 39 వైన్స్‌షాపులు, మూడు బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. ప్రతిరోజు ఒక్కో దుకాణంలో రూ.2 నుంచి 3లక్షల వరకు మద్యం విక్రయాలు జరగగా, కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా రూ.4 నుంచి 5లక్షల మద్యం విక్రయాలు జరిగినట్లు వ్యాపారులు తెలిపారు. ఇటీవల పలు రకాల బ్రాండ్‌లకు ధరలు పెంచారు. పెరిగిన మద్యం ధరలను సైతం లెక్కచేయకుండా తాగేశారు.. మద్యం కాకుండా విందు భోజనాలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు.జిల్లా కేంద్రంలో మహా నగరాల తరహాలో రెడీమేడ్ ఫాస్ట్‌పుడ్ సెంటర్లలో మాంసం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని ప్రాంతాల్లో మటన్, చికెన్ షాపులతో పాటు వివిధ వ్యాపార దుకాణాల్లో సందడిగా కనిపించింది. జిల్లాలోని 19 మండలాల పరిధిలో 250 క్వింటాళ్లకు పైగా చికెన్, 120 క్వింటాళ్లకు పైగా మటన్‌తో పాటు చేపలు ఫాస్ట్‌పుడ్ సెంటర్లలో తయారుచేసిన వంటకాలు కొనుగోలు చేశారు. కొత్త సంవత్సర వేడుకల్లో కేక్‌లు కట్ చేసేందుకు యువత ప్రాధాన్యతనివ్వడంతో బేకరీల్లో సందడి కనిపించింది.

పోలీసుల విస్తృత తనిఖీలు

నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా ఉండేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేశారు. జిల్లాలో మొత్తం ఆరు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. ఎస్పీ విష్ణు ఎస్ వారియార్ కొన్ని ఆంక్షలను ముందస్తుగా వెల్లడించడంతో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. నిర్మల్ డీఎస్పీ మనోహర్‌రెడ్డి, భైంసా డీఎస్పీ ఆధ్వర్యంలో ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో సీఐలు, ఎస్సైలు బందోబస్తును నిర్వహించారు.జిల్లా కేంద్రంలో డీఎస్పీ మనోహర్ రెడ్డి, పట్టణ, రూరల్ సీఐలు జాన్‌దివాకర్, జీవన్ రెడ్డి బందోబస్తు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు.

జాతీయ స్థాయిలోనూ రాణించాలి



విద్యార్థిని అభినందిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

కుభీర్: కాసిపేటలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న జాదవ్ కృష్ణంరాజ్ అండర్–14 విభాగంలో జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికకావడం గర్వకారణమని ముథోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం కుభీర్ మండలం సిర్పెల్లి గిరిజన తండాకు చెందిన జాదవ్ గోపీచంద్–రేణుబాయి దంపతుల కుమారుడైన కృష్ణంరాజ్‌ను దేగాంలోని తన నివాసంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిలోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు గాను పాఠశాల స్థాయి నుంచే క్రీడలను నిర్వహిస్తోందన్నారు. కుగ్రామంలో పుట్టిన గిరిజన బిడ్డ కృష్ణంరాజ్‌కు తనవంతు సహాయ సహకారాలను అందిస్తానన్నారు. కరాటేలో జాతీయ స్థాయికి ఎదగడం ముథోల్ నియోజకవర్గానికి గర్వకారణమని కొనియాడారు. ఈ సందర్భంగా తండ్రి గోపీచంద్‌ను సత్కరించారు. రమేశ్ మాశెట్టివార్, సాహెబ్‌రావు, గౌర శ్రీనివాస్, టీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

రాష్ట్ర స్థాయి విద్యార్థికి ఘన సన్మానం

భైంసారూరల్ : కిక్ బాక్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన కుభీర్ మండలం సిర్పెల్లి తండాకు చెందిన కృష్ణంరాజ్ అనే విద్యార్థిని సోమవారం పట్టణంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. కృష్ణంరాజ్ జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం అతడిని ఘనంగా సత్కరించి అభినందించారు. మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాలోడ్ శ్రీనివాస్, అన్సారీ శ్రీనివాస్, ముత్యం, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో మహా అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

నిర్మల్ కల్చరల్ : జిల్లా కేంద్రం లోని హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం వేలాది మంది భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాదాపు ఐదు వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి చనిగారపు చిన్నయ్య, వేణుగోపాల్ రెడ్డి, మురళి, నవయుగ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పశువైద్యాధికారిగా గజ్జారాం



నిర్మల్‌టౌన్: జిల్లా పశువైద్యాధికారిగా గజ్జారాం నియమితులయ్యారు. కుంటాల మండల కేంద్రానికి చెందిన గజ్జారాం గతంలో అసిస్టెంట్ పశుసంవర్ధక శాఖ అధికారిగా పనిచేశారు. అనంతరం నిజామాబాద్ జిల్లా అధికారిగా పనిచేశారు. ఆయనను ఇటీవలే నిర్మల్‌కు బదిలీ చేశారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి అధికారిగా పనిచేస్తున్న జాఫర్ హైమద్ స్థానంలో మంగళవారం బాధ్యతలను చేపట్టనున్నారు.

అల్లోల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

నిర్మల్‌టౌన్: అల్లోల చిన్నమ్మ నారాయణ్‌రెడ్డి మెమోరియల్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర గృహనిర్మాణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి నేతృత్వంలో ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్‌ను వెలువడిన నేపథ్యంలో టీఆర్‌టీ డీఎస్సీ అభ్యర్థుల కోసం పట్టణంలోని బస్ డిపో వద్ద ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 3వ తేదీ నుంచి శిక్షణ తరగతులను నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు రకోచింగ్ సెంటర్లలో పేర్లను నమోదు చేసుకోవాలని ప్రిన్సిపల్ జనార్దన్ రెడ్డి సూచించారు. మిగతా వివరాలకు 9963467664 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

వాణిజ్య పంటలపై రైతుల ఆసక్తి


పుప్పాల శంకర్ తోటలో ఏపుగా పెరిగిన మలబారు వేప మొక్కలు

మలబారు వేపసాగులో పెంబి రైతు

పెంబి: వాణిజ్య పంటల సాగుపై పెంబి రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఒకే రకమైన పంటలు పండించడానికి స్వస్తి పలికి సాంకేతికతను వినియోగించుకొని వ్యవసాయంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు. మండలంలో రైతులు ఎక్కువగా పత్తి, పసుపు, మొక్కజొన్న, వరి పంటలు సాగు చేస్తుంటారు. ఈ పంటలకు ఎక్కువ పెట్టుబడి, శ్రమ తక్కువగా లాభం వస్తుండడంతో వాణిజ్య పంటలపై దృష్టి సారిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన రైతు పుప్పాల శంకర్ మూడు ఎకరాల్లో పొలంలో ఏడాదిన్నర క్రితం మలబారు వేప పంటను వేశాడు. నేడు అది ఏపుగా పెరిగా పచ్చని వనంలా కనిపిస్తూ అందరి దృష్టిని ఆకర్శిస్తోంది. ఒక్కో మొక్కకు రూ.35 వెచ్చించి బెంగుళూరు నుంచి తెప్పించి మూడు ఎకరాల్లో మొక్కలు నాటారు. మలబారు వేప పంటకు తక్కువ పెట్టుబడి, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు పొందవచ్చని రైతు పుప్పాల శంకర్ చెప్పారు. ఈ పంట ఏడు సంవత్సరాల తర్వాత చేతికొచ్చి మంచి లాభాలను తెచ్చి పెడుతుందంటున్నారు. మలబారు వేపతో కాగితం, గృహోపకరణాలు, ఫర్నిచర్ తయారీకి ఉపయోగిస్తుండడంతో దీనికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఈ పంటకు నీటి వినియోగం తక్కువగా ఉండడంతో రైతులు మలబారు పంటపై ఆసక్తి చూపుతున్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారి, పాల్గొన్న సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు

ఖానాపూర్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన త్రైమాసిక సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ ఆకుల శోభారాణి అధ్యక్షత వహించారు. సత్తెనపల్లె సింగిల్ విండో చైర్మన్ ఆమంద శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అంకం అనూశ హాజరయ్యారు. మండల పరిధిలో పనిచేసే అధికారులు 75 శాతం సమావేశానికి రాలేదు. ఎజెండాలో ప్రతి శాఖకు చెందిన నివేదికలో ఆ అధికారి నుంచి సమాచారం రాలేదని పేర్కొనడం గమనార్హం. ఎన్నిసార్లు అధికారులందరూ మండల సమావేశానికి హాజరుకావాలని, ఎంపీపీ ఆకుల శోభారాణితో సహా సభ్యులు కోరారు. అధికారుల బాధ్యతా రాహిత్యంపై పలుమార్లు ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ అధికారుల తీరులో మార్పు రాకపోవడం గమనార్హం. ఐకేపీ, విద్యుత్, ఐసీడీఎస్, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, వైద్య, రెవెన్యూ శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. అటవీ, గిరిజన , విద్య, ఆర్‌అండ్‌బీ, వ్యవసాయం, ఈజీఎస్, సాంఘిక సంక్షేమ, పశుసంవర్ధక, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు సమావేశానికి రాలేదు. సింగిల్ విండో చైర్మన్ ఆమంద శ్రీనివాస్, సభ్యులు గుగ్లావత్ కిషన్ పాతయెల్లాపూర్‌లో పీహెచ్‌సీ ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పుడున్న పీహెచ్‌సీ పెంబి మండలంలో ఉన్నందున ఖానాపూర్ మండలంలో ఒకటి ఏర్పాటు చేయాలని కోరారు. మిషన్ కాకతీయలో ఇప్పటి వరకు ఎన్ని పనులు చేపట్టారని సభ్యులు ఏఈని ప్రశ్నించగా ఇప్పటి వరకు 24 చెరువులను పునరుద్ధరించామని తెలిపారు. 4వ విడుతలో ఖానాపూర్, పెంబి మండలాల్లో మిగిలిన చెరువుల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపగా అందులో 5 చెరువులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణ మాట్లాడుతూ ఖానాపూర్, పెంబి మామడకు మిషన్ భగీరథ పథకంలో రూ.22 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. పీహెచ్‌సీ టి. వేణుగోపాల్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీల శానిటేషన్ కోసం ప్రతి జీపీకి ఆరోగ్య శాఖ రూ.10 వేలు మంజూరు చేస్తుందన్నారు. ఈ నిధులను వినియోగించుకోవాలని ఆయన కోరగా అసలు ఆ నిధులు వస్తున్న విషయమే తమకు తెలియదని సభ్యులు తెలిపారు. నిధులు ఏఎన్‌ఎం పంచాయతీ కార్యదర్శుల జాయింట్ ఖాతాలో జమ అవుతాయని చెప్పారు. ప్రతి జీపీకి రూ. 50 వేల చొప్పున కేటాయించామన్నారు. సమావేశంలో సభ్యులు సుతారి రాజేశ్వర్, నేరెళ్ల సత్యనారాయణ, నాసాని లక్ష్మి, గడ్డం మోహన్, వెన్నెలవార్ లలిత, పెంబి పెద్ద మల్లయ్య, గొర్రె ముత్తవ్వ, మహ్మద్ అశ్వక్, రెడ్డి పోసాని, పోతురాజుల లచ్చవ్వ, పుప్పాల లక్ష్మి, ఎంపఏ జమీల్, ఎంపీడీవో విలాస్‌కుమార్‌గౌడ్, ఈవోపీఆర్డీ చిక్యాల రత్నాకర్‌రావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బజరంగ్‌దళ్ మండల కార్యవర్గం ఎన్నిక


బజరంగ్‌దళ్ నూతన కార్యవర్గ సభ్యులు

పెంబి: బజరంగ్‌దళ్ మండల కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని హరిహర దేవాలయంలో సోమవారం ఖానాపూర్ బజరంగ్‌దళ్ అధ్యక్షుడు కాత్లే జయ్, బీజేపీ మండల అధ్యక్షుడు తులాల సదాశివ్ ఆధ్వర్యంలో ఎన్నుకొన్నారు. మండల అధ్యక్షుడిగా వెన్నెల సూర్యతేజ, విద్యార్థి ప్రముఖ్‌గా మల్లపల్లి శైలేందర్, గోరక్ష ప్రముఖ్‌గా రంగు మహేశ్, ప్రధాన కార్యదర్శిగా మల్లపల్లి సందీప్ ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు సూర్యతేజ బజరంగ్‌దళ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఐట్ల రాజేశ్వర్, భుక్య రాజు, బోరే శేఖర్, గుగ్గిల్ల భూమేశ్, రమేశ్, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త జోగు శేఖర్, బజరంగ్ దళ్ సభ్యులు కృష్ణమాచారి, మల్లపల్లి సాయివర్ధన్, శ్రీకాంత్, ప్రభాకర్, విష్ణువర్ధన్, రాజేందర్, రాజేశ్వర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

ఖానాపూర్: తర్లాపాడులో సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ఓంకారేశ్వర ఆలయ ప్రాంగణం, గ్రామంలోని పలు చోట్ల మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడాలని, మొక్కలను విరివిగా పెంచాలని గ్రామస్తులను కోరారు. ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 50 మంది వలంటీర్లతో ప్రోగ్రాం అధికారి క్యాతం సంతోష్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి బొంత చిన్నబాపు, నాయకుడు కట్ట శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం

కడెం : మద్దిపడగలో సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పలువురి ఇళ్లలో ఇంకుడు గుంతలను తవ్వారు.అనంతరం శివాలయం ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల ఉపయోగాలను వివరించారు. నేటితో శీతాకాల శిబిరం ముగియనున్నట్లు ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కే సుధాకర్‌రెడ్డి తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.


మద్దిపడగలో ఇంకుడుగుంత తవ్వుతున్న విద్యార్థులు

ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు





తెలంగాణ చౌరస్తాలో పాల్గొన్న సీఐ, ఎస్సై, నాయకులు, శ్రీవేంకటేశ్వర ఆలయంలో కొత్త సంవత్సరం సందర్భంగా భక్తుల పూజలు, బెల్లాల్‌లో కేక్ కట్ చేస్తున్న యువకులు

ఖానాపూర్: మండలంలో సోమవారం 2018 కొత్త సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. తెలంగాణ చౌరస్తాలో స్థానిక సీఐ ఆకుల అశోక్, ఎస్సై వినయ్‌కుమార్ కేకు కట్ చేశారు. గోసంపల్లెకు చెందిన టీఆర్‌ఎస్ నాయకులు నామెడ ధర్మరాజు, కొప్పుల రాజేశ్వర్, తూము చరణ్‌కుమార్ పాల్గొన్నారు. మండల సమావేశంలో ఎంపీపీ ఆకుల శోభారాణి సభ్యులతో కలిసి కేకు కట్ చేసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక వేంకటేశ్వర ఆలయంణలో భక్తులు పూజలు చేశారు.

కడెం, దస్తురాబాద్‌లో..

కడెం : కడెం, దస్తురాబాద్ మండలాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పర్యాటకులతో కడెం జలాశయ ప్రాంతమంతా రద్దీగా కనిపించింది. సెలవుదినం కావడంతో కడెంకు వచ్చి బోట్లలో విహరించారు. విద్యార్థులు, యువకులు ఇక్కడికి చేరుకొని కడెం జలాశయంలో సెల్ఫీలు తీసుకున్నారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు. మండల ప్రజలకు ఎంపీడీవో విలాస్‌కుమార్‌గౌడ్, తహసీల్దార్ నర్సయ్య, ఎస్సై గొర్ల అజయ్‌బాబు, దస్తురాబాద్ ఎస్సై నాగపురి శ్రీనివాస్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నల్ల జీవన్‌రెడ్డి, కోల గంగన్న, టీఆర్‌ఎస్ దస్తురాబాద్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భుక్యా రాజునాయక్, ముడికె ఐలయ్యయాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.


బోటులో విహరిస్తున్న పర్యాటకులు

ముధోల్

ntnews.com ntnirmal.com

కొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలి



కల్లూర్‌లో సాయిబాబా హారతిలో పాల్గొన్న భక్తులు

భైంసా, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరంలో ప్రజలు కొత్త ఆశయాలు, సరికొత్త ఆలోచనలతో లక్ష్యాలను సాధించేందుకు ముందుకు సాగాలని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గత సంవత్సరం రాష్ట్రంలో విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయ రంగాల్లో ప్రభుత్వం అనేక మార్పులు తీసుకువచ్చిందన్నారు. ఈ నూతన సంవత్సరంలో రైతులకు వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తుందని అన్నారు. దేశంలోనే ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ మహిళలు ఇంటి ముంగిట రంగు రంగుల ముగ్గులు వేశారు. ఎక్కడ చూసిన నూతన సంవత్సర వేడుకల సందడి కనిపించింది. అందరికీ మంచి జరగాలని ఆలయాల్లో పూజలు నిర్వహించారు. తమ కలలు నేరవేరాలని కోరుకుంటున్నారు.

కల్లూర్‌లో భక్తుల సందడి

కుంటాల : మండలంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కల్లూర్ సాయిబాబా ఆలయంలో సోమవారం భక్తుల సందడి నెలకొంది. సోమవారం 2018 సంవత్సరం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బాబా హారతిలో పాల్గొన్నారు. ముందుగా సాయిబాబాకు అభిషేకం, అలంకరణ, హారతి తదితర పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు సోమవారం కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. కల్లూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఒకరికొకరు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

లోకేశ్వరం : మండల కేంద్రంలోని శివాలయంతో పాటు బ్రహ్మేశ్వర్ ఆలయం, ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో సోమవారం ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరం 2018లో తమ కుటుంబాలు ఆయురారోగ్యాలతో ఉండి సిరి సంపదలు కలుగాలని దేవతలను వేడుకున్నారు. ప్రజలు ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొని మిఠాయిలు పంచి పెట్టుకున్నారు.

శబరిమలైకి అయ్యప్ప భక్తులు



ఇరుముడి కడుతున్న గురుస్వామి సాయినాథ్

భైంసా, నమస్తే తెలంగాణ : పట్టణంలోని కిసాన్‌గల్లీ సాయిబాబా మందిరం నుంచి అయ్యప్ప మాలధారులు సోమవారం కేరళ రాష్ట్రంలోని శబరిమలైకి బయలుదేరి వెళ్లారు. గురుస్వామి మంత్రి సాయినాథ్ ఇరుముడులు కట్టారు. 41 రోజుల పాటు నియమ నిష్ఠలతో దీక్షలు చేపట్టిన మాలధారులు ప్రత్యేక వాహనాల్లో శబరిమలైకి వెళ్లారు. అయ్యప్ప స్వామిని దర్శించుకొని దీక్ష విరమించనున్నట్లు గురుస్వామి సాయినాథ్ తెలిపారు. కార్యక్రమంలో అల్లకొండ సాయినాథ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం



సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

బాసర : సరస్వతీ అమ్మవారి ఆలయ పాలకవర్గ చైర్మన్ శరత్ పాఠక్‌తో పాటు సభ్యులు నూకం రామారావు, మూడ నాగభూషణం గుప్తా, మాణిక్‌రెడ్డి, బాల లక్ష్మి తదితరులను సోమవారం పలువురు నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ.. సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దేవేందర్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం

కుంటాల : మండలంలోని ఓలా గ్రామంలో ప్రభాత్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం సర్పంచ్ ఎగ్గాం గజ్జరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆసక్తి మహిళలు శిక్షణ కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్వేత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి చాట్ల గాయత్రి, నాయకులు బక్కయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి స్టాల్ ప్రారంభం



తాగునీటి స్టాల్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

బాసర : బాసర రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా తాగునీటి స్టాల్‌ను ఆదివారం ప్రారంభించారు. ప్రయాణికులకు రూ.5లకే లీటరు నీటిని అందించనున్నట్లు రైల్వే స్టేషన్ మాస్టర్ తెలిపారు. నీటి స్టాల్‌ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీఆర్పీ కానిస్టేబుల్ నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

శిశు మందిరాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య

తానూరు: శిశు మందిరాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అంతుందని విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సహ సంఘటక్ కార్యదర్శి జగదీశ్ జీ అన్నారు. సోమవారం ముథోల్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్‌ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల స్థాయి పరిశీలించి విద్యార్థులు పలుప్రశ్నాలు అడిగి తెలుసుకున్నారు. ప్రకృతిలో ఎక్కువగా పూజించాల్సిన దేవతల్లో సూర్యభగవానుడేనన్నారు. అందరికీ సూర్య అష్టకం రావాలన్నారు.దీని వద్ద మానవునిలో ఉన్న శక్తిని సూర్య భగవనుడు వెలికి తీయాలని ప్రార్థించారు. విద్యార్థులకు శ్రీజ్ఞానసరస్వతీ అమ్మవారి రూపాలను క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నామాల భోజన్న సుదర్శన్, మానాజీ, ఆచార్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ మందిరంలో ఆకట్టుకున్న దీపాలంకరణ



దీపాలంకరణ చేసిన దృశ్యం

భైంసా, నమస్తే తెలంగాణ : పట్టణంలోని పురాణ బజార్‌లో ఉన్న మార్వాడి ధర్మశాల కృష్ణ మందిరంలో ఆదివారం రాత్రి నిర్వహించిన దీపాలంకరణ ఆకట్టుకుంది. ధనుర్మాస వేడుకలను పురస్కరించుకొని మార్వాడి మహిళలు ప్రత్యేకంగా దీపాలంకరణ చేశారు. కృష్ణ మందిరంలో నలుమూలల జ్యోతులను వెలగించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏడాది డిసెంబర్ చివరి మాసంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మహిళలు తెలిపారు. నూతన సంవత్సరమంతా ప్రజలంతా సుఖ శాంతులతో జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మార్వాడీ సమాజ్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటింటా సామాజిక ఆర్థిక సర్వే



సర్వేలో వివరాలు సేకరిస్తున్న విద్యార్థులు

భైంసారూరల్ : మండలంలోని ఎగ్గాం గ్రామంలో గోపాల్‌రావు పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల శీతాకాల శిబిరం కొనసాగుతోంది. ఇందులో భాగంగా సోమవారం ఇంటింటా సామాజిక ఆర్థిక సర్వే చేపట్టారు. కుటుంబ ఆర్థిక స్థితిగతులు, విద్య, ఉపాధి వివరాలు, ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు, విద్యుత్తు, నీటి వసతి, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్డి అందుబాటులో ఉన్నదా లేదా అనే వివరాలను సేకరించారు. బడి మానేసిన విద్యార్థుల సంఖ్య, 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. 22 అంశాలతో కూడిన వివరాలను సేకరించారు. పరిసరాల పరిశుభ్రత, మురికి కాలువలు, ఓటు హక్కు ప్రాధాన్యత, మరుగుదొడ్డి వాడకం, సామాజిక పెన్షన్లు, పంట మార్పిడి, వర్మి కంపోస్టు తయారీ తదితర వాటిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్‌ఎస్‌ఎస్ అధికారి సత్యపాల్‌రెడ్డి పరిశీలించి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి రవికుమార్, అధ్యాపకులు రమేశ్, సల్లా శ్రీనివాస్, పిండిగ శ్రీనివాస్, కిషన్, నాయకులు సంజీవ్‌రెడ్డి, గంగాధర్, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భైంసా, నమస్తే తెలంగాణ : పట్టణంలో మంగళవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త విద్యుత్తు లైన్ ఏర్పాటులో భాగంగా ఈ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. కిసాన్‌గల్లీ, సాయిబాబా మందిరం, పాండ్రిగల్లీ, కుంట ఏరియా, పిల్లిగుట్ట ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు అంతరాయం ఉంటుందని, ఇందుకు వినియోగదారులు శాఖకు సహకరించాలని కోరారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్న గురుస్వాములు

తానూర్ : మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మీ ఆలయంలో ఆదివారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. గురుస్వామి గోపాల్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకం, అలంకరణ, పుష్పాభిషేకం, హారతి తదితర పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అయ్యప్ప మాలధారులు ఆలపించిన భక్తి గేయాలు అలరించాయి. కార్యక్రమంలో పుండ్లీక్, సిద్ధూ, చారితో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసా, నమస్తే తెలంగాణ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2018 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. తపస్ రూపొందించిన క్యాలెండర్ దేశ భక్తుల చిత్రపటాలతో విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించేలా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశిరాజ్, రాజేశ్వర్, సుదర్శన్, రాజేశ్వర్, అజయ్, చంద్రప్రకాశ్, నవీన్‌కుమార్, దత్తురాం పటేల్, శ్రీకాంత్, అరుణ్‌రాజ్, ధీరజ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి



చాత్తాద శ్రీవైష్ణవ క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: 2018 నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ శాంతులతో ఉండాలని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. సోమవారం ఆమె తన నివాస గృహంలో 2018కి సంబంధించిన చాతాద శ్రీవైష్ణవ క్యాలెండర్లను ఆవిష్కరించారు. తిథి నక్షత్రాలతో ముద్రించిన క్యాలెండర్లను చూసి రేఖానాయక్ శ్రీవైష్ణవులను అభినందించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో చాత్తాద శ్రీవైష్ణవ సంఘం గౌరవ అధ్యక్షుడు నల్లురి రాజేందర్, సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తూఫ్రాన్ శ్రీనివాస్, డి. మనోహర్, ఉపాధ్యక్షుడు మంత్ర రాజ్యం దేవేందర్, కోశాధికారి చింతామణి శ్రీనివాసకృష్ణ స్వామి, సహకార్యదర్శి కృష్ణ చైతన్య, న్యాయ సలహాదారులు మంత్ర రాజం సురేశ్, సీనియర్ నాయకులు ఎస్. వెంకట నర్సయ్య, ఆర్తి నరసింహస్వామిలతో పాటుగా శ్రీధర్, ఫణీంద్ర, ప్రశాంత్, జువ్వి దేవేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ విభాగ్ స్థాయి ఖేల్ ఖుద్‌కు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

తానూర్ : ఇటీవల భైంసా పట్టణంలోని కిసాన్‌గల్లీ శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన సంకుల స్థాయి ఖేల్ ఖుద్ పోటీల్లో మండలంలోని భోసి శిశు మందిర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఆదిలాబాద్ విభాగ్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. 100 మీటర్ల పరుగు పందెంలో పృథ్వీరాజ్, 200 మీటర్ల పరుగు పందెంలో రితీశ్, లాంగ్ జంప్‌లో వైష్ణవి, హై జంప్‌లో వైష్ణవి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పాఠశాలలో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు దత్తాత్రి, ఉపాధ్యాయులు చంద్రకాంత్, నారాయణ, లక్ష్మీకాంత్, లక్ష్మణ్, గీత, వనజ, స్రవంతి, శారద, రాణి, వైభవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

జడ్పీ చైర్మన్ శోభా సత్య నారాయణ్ గౌడ్



జడ్పీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీడీవోలు

నిర్మల్‌టౌన్ : నూతన సంవత్సరంలో ఉమ్మడి జిల్లా అభివృద్ధికి అధికారులందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని జడ్పీ చైర్‌పర్సన్ శోభా సత్య నారాయణ గౌడ్ అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా నిర్మల్ ఎంపీడీవోల సంఘం నాయకులు సోమవారం జడ్పీ చైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 2018లో అన్ని జిల్లాల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో అధికారులు ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వానికి ప్రణాళికలను పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు గజ్జారాం, గంగాధర్, దేవేందర్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగాఅయ్యప్ప పడిపూజ



పూజ చేస్తున్న ఎంపీ నగేష్

బోథ్, నమస్తే తెలంగాణ: మండలంలోని సొనాల గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం సోమవారం కన్నుల పండువగా జరిగింది. అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో రామాలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీల సహకారంతో పూజా కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన 28 మంది అయ్యప్ప దీక్షా పరులతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పూజలో పాల్గొన్నారు. మొదట అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తిని పల్లకీలో ఊరేగించారు. రామాలయం నుంచి గ్రామంలోని వీధుల గుండా స్వామియే శరణం అయ్యప్ప అంటూ భజనలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం మహా పడిపూజ నిర్వహించారు. ప్రవీణ్ గురుస్వామి పూజా చేపట్టారు. అయ్యప్ప దీక్షా పరులతో సహపంక్తి భోజనాలు చేశారు.

పూజలు నిర్వహించిన ఎంపీ నగేశ్

పార్లమెంట్ సభ్యుడు గొడం నగేశ్ అయ్యప్ప పడి పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేసి కొబ్బరి కాయలు కొట్టారు. వెంట ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఆడె సుశీల, టీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ రమణ, ఆలయ కమిటీ చైర్మన్ తుల నారాయణ, తదితరులు ఉన్నారు.

క్రీడాపోటీలను శాంతియుతంగా నిర్వహించాలి



నాగోబా యూత్ సభ్యులతో సమావైశమైన డీఎస్పీ వెంకటేశ్

ఇంద్రవెల్లి : నాగోబా జాతర సందర్భంగా నిర్వహించే క్రీడాపోటీలను శాంతియుతంగా జరుపుకుందామని ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్ అన్నారు. మండలంలోని కెస్లాపూర్ నాగోబా ఆలయంలో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయన నాగోబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగోబా ఆలయ ఆవరణలో నాగోబా యూత్ సభ్యులతోక్రీడా పోటీల నిర్వహణపై ప్రత్యేకంగా సమావేశమై చర్చించారు. క్రీడా దుస్తులతోపాటు సామగ్రిని పోలీస్‌శాఖ తరపున అందిస్తామన్నారు.

పోటీల్లో అన్ని వర్గాల యువకులు పాల్గొనే విధంగా కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సై అరికిల్ల గంగారాం, సర్పంచి మెస్రం నాగ్‌నాథ్, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనంద్‌రావ్, నాగోబా యూత్ అధ్యక్షుడు మెస్రం శేగ్‌నాథ్, సభ్యులు కోవ మనోజ్, మెస్రం జ్యోతి రాం, శేఖు, బారిక్‌రావ్ తది తరులు పాల్గొన్నారు.

ముస్తాబైన ఖాందేవ్ ఆలయం

నార్నూర్ : మండలకేంద్రంలోని ఖాందేవ్ మందిరానికి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం ముస్తాబు చేస్తూ, జాతరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. అర్ధరాత్రి తొడసం వంశీయులు ఖాందేవ్‌కు పవిత్రమైన గంగాజలంతో అభిషేకించి , ఆచారం ప్రకారం సాంస్కృతి, సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని తొడసం వంశీయుల ఆలయ పీఠాధిపతి ఖామ్ముపటేల్ , సోనేరావ్, నాగోరావ్ తెలిపారు. మంగళవారం ఉదయం ఈ వంశం ఆడపడుచు ఇంటివద్ద తయారు చేసిన శుద్ధమైన నువ్వుల నూనె తాగనుందని తెలిపారు. నేటినుంచి జాతర అత్యంతవైభవంగా కొనసానున్నంద న్నారు. జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా పూర్తి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఆసిఫాబాద్ కుమ్రం భీమ్ జిల్లాలోని కెరమెరి మండలంలోని పరందోళి శివురులో కొలువుదీరిన ఆదివాసీల ఆరాధ్యదైవమైన జంగుబాయిదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు బయల్దేరుతున్న ఆదివాసీలు మండల కేంద్రంలోని ఖాందేవ్‌ను దర్శించుకొని వెళ్తున్నారు. అంతకుముందు ఆదివారం వివిధ గ్రామాలకు చెందిన తోడసం వంశీయులు కుటుంబ సమేతంగా మాన్కాపూర్ గ్రామానికి చెరుకోని గోవర్దన్‌గుట్ట వద్ద బస చేశారు. సోమవారం మాసామాల్‌పేన్‌కు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.



ఖాందేవ్ ఆలయం

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?



SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x}) = \frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $= (\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2} = N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$

where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is

$M = (\frac{11+1}{2})^{th}$ observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is

$M.D = \frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} = \frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} =$

$\frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20-30	30-40	40-50
Num—stu-	5	8	15	16	6


Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$\lvert x_i - \bar{x}\rvert$	fi $\lvert x_i - \bar{x}\rvert$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right] =$ 25 +2 = 27, mean deviation about the mean

$M.D. = \frac{1}{N}\sum_{i=1}^{5} f_i\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$



INTER SPECIAL MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30-40	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma f_i d_i^2}{N} - \left(\frac{\Sigma f_i d_i}{N}\right)^2\right] =$

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$f_i \times (x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma f_i(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0-10	10-20	20-30	30-40	40-50	50-60	60-70
Num-suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-companies	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.



గుహ నుం వస్తున్న ఆదివాసీలు



గుహలో గుమిగూడిన భక్తులు



తరలి వస్తున్న మహారాష్ట్ర భక్తులు





పల్లకితో నృత్యం చేస్తున్న మహిళలు



వేదికపై 8 గోత్రాల పూజారులు

అమ్మకు నీరాజనం

- జంగుబాయి దర్శనానికి అడవిబిడ్డలు
- రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల సంఖ్య
- సంస్కృతీ సంప్రదాయల మధ్య పూజలు
- ఆటపాటలతో సందడే సందడి

ఆదివాసీల ఆరాధ్య దైవం జంగుబాయికు గిరిజనం నీరాజనం పడుతున్నది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నలుమూలలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. ఆది, సోమవారాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తమ ఇష్ట దైవానికి మొక్కులు తీర్చుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి ముస్తాబైన ఎడ్లబండ్లపై పిల్లాపాపలతో తరలిరావడం కనిపించింది. డోలు, తుడుం వాయిద్యాలు, సన్నాయి, కాలికోం సంగీతంతో అటవీ ప్రాంతం మారుమోగింది. ఎక్కడ చూసినా భక్తుల కోలాహలం నెలకొంది. పవిత్ర పుణ్యక్షేత్రంలోని టొప్లకస వద్ద స్నానాలు ఆచరించి భక్తిశ్రద్ధలతో దేవుని ప్రాంగణానికి చేరుకున్నారు. అక్కడే తయారు చేసిన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. భక్తుల సంఖ్య పెరగడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు.

-కెరమెరి



పూజారులకు మహిళల దండాలు



నినదిస్తున్న కాలికోం..



సామూహిక పూజలు చేస్తున్న దృశ్యం



కానుకలు వేస్తూ బయలుదేరిన భక్తురాలు






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్-2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్-1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్-2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



ఏ జీవిలో ఆస్యకుహరం అదనపు శ్వాసావయవం?


మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.

పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్-3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్-1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్-3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్-4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్-సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ - బి$_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ - డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ - బి$_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్-1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్-3)

2 మార్కుల ప్రశ్నలు


1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్-1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్-1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**




6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్-2)
8. కస్క్యూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్-4)

1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్-1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్-1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్-1)
4. ఫొటోపాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్-1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్-5)



6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్-3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్-1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు


1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లేమార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.

పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)
ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్-2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్-1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్-1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్-5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్-1)

2 మార్కుల ప్రశ్నలు


1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్-5)



2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్-2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్-1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్-3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్-2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్-5)



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్-3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్-1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్-1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్-6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్-2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్-1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్-1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్-1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్-2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్-1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్-2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్-1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్-1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్-2)
10. ఆస్యకుహరం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్-1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్-1)

అనాథాశ్రమంలో కొత్త సంవత్సర వేడుకలు



అనాథ బాలల మధ్య వేడుకలు జరుపుకుంటున్న చిన్నారులు



నిర్మల్‌లో పూజలు చేస్తున్న భక్తులు

నిర్మల్ టౌన్: వాళ్లంతా చదువుకునే పిల్లలు... అందరిలాగే కొత్త సంవత్సర వేడుకలను జరుపుకోవాలని నిర్ణయించారు. ఇంట్లో జరుపుకుంటే తామే సంతోషపడుతామని భావించిన విద్యార్థులు అమ్మానాన్న లేని అభాగ్యుల నడుమ జరుపుకొని వారికి చేయూతనివ్వాలని నిర్ణయించుకున్నారు. వారి నిర్ణయాన్ని తల్లిదండ్రులకు చెప్పి ఒప్పించారు. పిల్లలంతా పట్టణంలోని వైఎస్ఆర్ కాలనీలో ఉన్న అమ్మ వృద్ధాశ్రం, అనాథ బాలిక ఆశ్రమంలో కొత్త సంవత్సర వేడుకలను సోమవారం జరుపుకొన్నారు. ఐదు ఫ్యాన్లను విరాళంగా అందించారు. పట్టణంలోని ఈద్గాం ప్రియదర్శినగర్ కాలనీకి చెందిన నవనీత, సాయికిరణ్, హర్ష, నందిత, తేజని ఏడాది కాలంగా పోగు చేసిన డబ్బుతో ఈ వేడుకలను జరుపుకొన్నారు. వీరితో పాటు తల్లిదండ్రులు సుదర్శన్-రాణి, సంతోష్-విద్యారాణి, అమ్మ వృద్ధాశ్రం నిర్వాహకులు సుధాకర్-నందిని తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం అంటూ పలువురు కేకు కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. హ్యాపీ న్యూయర్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇండియన్ మోటర్ డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. నిర్వాహకుడు నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల పూజలు

నిర్మల్ కల్చరల్ : కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గండిరామన్న, నగరేశ్వరవాడ, అయ్యప్ప హరిహరక్షేత్రం, గాయత్రీమాత, దేవరకోట,బుధవార్‌పేట్ శివకోటి ఆలయం, వెంకటాద్రిపేట్ ఓంకారేశ్వర ఆలయాల్లో ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు చేశారు.

దిలావర్‌పూర్‌లో...

దిలావర్‌పూర్: మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సరం 2018 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో యువకులు నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఉదయం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ముల దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మామడలో...

మామడ : మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యూసాంగ్వి కస్తూర్బా బాలికల పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. ఈసందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.



న్యూసాంగ్వి కేజీబీవీలో కేక్ కట్ చేస్తున్న ప్రత్యేకాధికారిణి జ్యోతి

బీజేపీలో చేరికలు



బీజేపీలో చేరిన కాల్వ గ్రామ యువకులతో పార్టీ నాయకులు

దిలావర్‌పూర్: కాల్వ గ్రామానికి చెందిన యువకులు సోమవారం బీజేపీలో చేరినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు పిసరి శైలేశ్వర్ తెలిపారు. కాల్వలో నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అయ్యన్న గారి భూమయ్య పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ సామ రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, ముస్కు సాయరెడ్డి, నరేశ్, మనోహర్, రాజు, శేఖర్, గంగారెడ్డి, లక్ష్మణ్, రవి తదితరులున్నారు.

దవాఖానలో అన్నదానం



అన్నదానం చేస్తున్న దృశ్యం

నిర్మల్ కల్చరల్ : రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సోదరుడు అల్లోల మురళీధర్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని సోమవారం స్థానిక ప్రసూతి దవాఖానలో రోగులకు, కుటుంబ సభ్యులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సత్యసాయి సేవా సమితి నిర్వాహకుడు మధుసూదన్‌చారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంట్లో నిర్వంహించే శుభకార్యాల్లో మిగిలిన తిను బండారాలను సేవాసమితికి అందజేయాలని కోరారు. కార్యక్రమంలో భీంసేన్, బిల్లి రాము, లక్ష్మారెడ్డి, అభి, రమణారెడ్డి, నర్సింహ రాజు, చారి, రాజు, కమలమ్మ తదితరులు ఉన్నారు.

గల్ఫ్ బాధితుల కోసం ఎన్ఆర్ఐ పాలసీని అమలు చేయాలి

నిర్మల్ టౌన్: గల్ఫ్ వలస కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించేందుకు ఎన్ఆర్ఐ పాలసీని అమలు చేయాలని గల్ఫ్ బాధితుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోతుగంటి సాయేందర్ అన్నారు. సోమవారం పట్టణంలోని సంఘ కార్యాలయ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గల్ఫ్ బాధితుల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలను చేసినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయి కొందరు, మరికొందరు అక్కడ పనిలేక రోడ్డున పడి తిరిగి ఇంటిబాట పడుతున్నారన్నారు. వారి సంక్షేమానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని కోరారు. అనంతరం గల్ఫ్ బాధితుల ఆధ్వర్యంలో రూపొందించిన కర పత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకుడు సాయన్న, గల్ఫ్ బాధితులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న జిల్లా అధ్యక్షుడు సాయేందర్

మంత్రి సహకారంతో వెండి వర్తకుల సంక్షేమానికి కృషి



అధ్యక్షున్ని సన్మానిస్తున్న వర్తక సంఘు నాయకులు

నిర్మల్ టౌన్: మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో నిర్మల్‌లో వెండి, బంగారం వర్తకుల సంక్షేమానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు కోటగిరి అశోక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గండిరామన్న ఆలయంలో వెండి, బంగారం వర్తక సంఘం పట్టణ ఎన్నికలను సోమవారం నిర్వహించారు. అధ్యక్ష పదవి కోసం నలుగురు పోటీ పడగా కోటగిరి అశోక్ 147 ఓట్ల గాను 101 ఓట్లు సాధించి వరుసగా మూడో సారి అధ్యక్ష పదవి చేపట్టారు. అశోక్‌తో పాటు ప్రధాన కార్యదర్శి ముప్పిడి రాజేశ్వర్‌ను వెండి, వర్తక సంఘం నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో కులవృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న వెండి వర్తక వ్యాపార, కార్మికులకు ప్రభుత్వ పథకాలను మంత్రి సహకారంతో అందేలా చూస్తాన్నారు. సంఘాన్ని బలోపేతం చేసి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు కోటగిరి గోపి, కత్రోజి కృష్ణ, మేడారపు ప్రదీప్, కొండాజి రమేశ్, ముప్పిడి రవి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

శబరికి తరలిన అయ్యప్ప స్వాములు



దిలావర్‌పూర్ నుంచి శబరిమలకు తరలిన స్వాములు

దిలావర్‌పూర్: మండల కేంద్రానికి చెందిన గురు స్వామి ముథోల్ నరేందర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సోమవారం శబరిమలకు బయలు దేరారు. ఇరుముడులతో శరణం అయ్యప్ప స్వామి శరణం అయ్యప్ప అంటూ బయలు దేరినారు. బయలు దేరిన వారిలో వినయ్‌సాగర్, వైన్స్ శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, నడుకుడ రవి, శ్రీనివాస్, తదితరులున్నారు.

కొండగట్టుకు బయలుదేరిన ఆంజనేయ స్వాములు

మామడ : పొన్కల్ నాగదేవత ఆలయం వద్ద హనుమాన్ మాలధారణ స్వీకరించిన స్వాములు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వాములు భజన సంకీర్తనలు ఆలపించారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన భక్తులను ఆంజనేయ స్వాములు శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం కొండగట్టుకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో గురుస్వామి గొనుగొప్పుల గంగన్న, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న అంజనేయ స్వాములు

అంజనేయస్వామి ఆలయంలో గాయత్రీ హోమం

నర్సాపూర్ (జి): మండల కేంద్రంలోని పెద్ద అంజనేయస్వామి ఆలయంలో సోమవారం గాయత్రీ హోమం నిర్వహించారు. పుష్ప జానయ్య ఆధ్వర్యంలో కుంకుమార్చన, అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గాయత్రీ ఆలయ అర్చకుడు గంగాధర్‌శర్మ, నరహరి, కోడె సుధాకర్, బర్కుంట గంగారాం, సాగర్, విజయ్, పెద్ద రామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన వైద్య శిబిరం

నిర్మల్‌టౌన్ : పట్టణంలోని వంజరి సంఘం భవనంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆక్యూప్రెషర్ వైద్య శిబిరం ఏడో రోజుకు చేరుకుంది. శిబిరంలో రోగులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మెడిసెమ్మెరాజు, నాయకులు నూకల విజయ్‌కుమార్, పి. కిషన్, రాజేశ్వర్, శంకర్, మోహన్, పత్తి శివప్రసాద్ పాల్గొన్నారు.



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం



- ప్రతి పేదవాడి ఇంట్లో విద్యుత్తు వెలుగులు
- సౌభాగ్య యోజనతో ఉచిత కనెక్షన్
- జిల్లాలో 650 విద్యుత్తు లేని గృహాలు గుర్తింపు

ఇంటింటా 'సౌభాగ్య'ం



సారంగాపూర్:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాల ద్వారా విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు యత్నిస్తున్నా ఇంకా వాటిని సద్వినియోగం చేసుకోని వారు చాలా మంది ఉన్నారు. చీకట్లోనే మగ్గుతూ కష్టాలు పడుతున్న వారూ ఉన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు కావస్తున్నా చీకటిలోనే కాలం వెళ్లదీస్తున్న వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర ప్రభుత్వం మరో సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా దేశం, రాష్ట్రంలోని అన్ని మారుమూల ప్రాంతాలతో పాటు పట్టణాల్లో ఎక్కడో ఊరి చివర విసిరిపాడేసినట్లు ఉండే అత్యంత పేదలకు విద్యుత్తు సౌకర్యం కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రధానంగా దేశం, రాష్ట్రంలో కొండల్లో, దట్టమైన అటవీప్రాంతాల్లో ఇంకా అనేక మంది పూరి గుడిసెల్లో జీవిస్తున్నారు. గ్రామాలకు దూరంగా ఉండడంతో విద్యుత్తు కనెక్షన్ ఇవ్వలేకపోతున్నారు. అటవీశాఖ పరిధిలో ఉన్న వారికి విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు కొన్ని అవాంతరాలు తలెత్తున్నాయి. ఇలాంటి వారికోసం కఠిన నిబంధనలు సడలించి విద్యుత్తును అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సౌభాగ్య పథకాన్ని రూపొందించాయి. ఇల్లుంటే చాలు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చేలా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. విద్యుత్తు కనెక్షన్ పొందేందుకు ఎవరికీ ఒక్కపైసా చెల్లించాల్సిన అవసరం లేదు. పూర్తిగా ఉచితం. దేశంలో జీవిస్తున్న ప్రతి కుటుంబానికి విద్యుత్తు అందించాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ' సహజబిజీలీ హర్‌ఘర్' పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టారు. రెండు నెలల క్రితం ప్రారంభమైన ఈ పథకం 'సౌభాగ్య' యోజనగాప్రజల ముందుకు తీసుకొచ్చారు. దీన్‌దయాళ్ గ్రామీణజ్యోతి యోజన సద్వినియోగం చేసుకోని వారు కూడా విద్యుత్తు కనెక్షన్ పొందే అవకాశం కల్పించారు. కొత్తగా విద్యుత్తు పోల్స్ ఏర్పాటు చేసి, కనెక్షన్ ఇవ్వలేని ప్రాంతాల్లో ఉండే వారికి విద్యుత్తు సౌకర్యం కల్పించనున్నారు. విద్యుత్తు ఇచ్చేందుకు ఏ ఒక్క అవకాశం లేనివారి కోసం సోలార్ ప్యాడ్‌ను ఏర్పాటు చేసి విద్యుత్తు అందించనున్నారు.



ఒక్కొక్కరికి 300 వాట్లు పరిమితి...

మారుమూల గిరిజన ప్రాంతాల్లో కానీ, గ్రామాల్లో, పట్టణాల్లో అత్యంత నిరుపేదలకు సౌభాగ్య పథకం వర్తిస్తుంది. వీరికి ఎలాంటి ఆదాయ మార్గాలు ఉండకూడదు.పూర్తిగా విద్యుత్తు సౌకర్యం లేని నిరుపేదలై ఉండాలి. ఒక్క ఇంటికి 300వాట్ల పరిమితి గల విద్యుత్తు సౌకర్యం కల్పిస్తారు. స్తంభాలు, కనెక్షన్ అందుబాటులో ఉంటే అక్కడ నుంచి కనెక్షన్ ఇస్తారు. లేదంటే సోలార్ ప్యాడ్‌ను ఏర్పాటు చేసి విద్యుత్తు సౌకర్యం కల్పించేలా చూస్తారు. ఒక్కో గృహానికి 5 ఎల్‌ఈడీ బల్బులు, ఒక డీసీ ఫ్యాన్, ఒక డీసీప్లగ్‌కు అవకాశం ఉండేలా విద్యుత్తు సౌకర్యం కల్పిస్తారు. దీంతో కిరోసిన్ దీపాలకు ప్రత్యామ్నాయ మార్గం చూపించడంతో పాటు పిల్లలు చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. కరెంట్ వాడకంతో ఆరోగ్య పరిరక్షణ, సమాచార వ్యవస్థ మెరుగుపడేందుకు అవకాశం ఉంటుందని కేంద్ర, రాష్ట్రాలు భావిస్తున్నాయి.

జిల్లాలో 650 కరెంట్ లేని గృహాలు ...

జిల్లాలో 19 మండలాల్లో ఇటీవల విద్యుత్తు ఏఈలు ఇంటింటికీ సర్వే చేపట్టారు. జిల్లాలో గృహాలకు సంబంధించిన 1,76,273 కరెంట్ కనెక్షన్లు ఉన్నాయి. ఏఈలు సర్వే చేయగా సుమారు 650 గృహాలకు కరెంట్ లేనివిగా గుర్తించారు. వీరికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించిన అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటకి మంజూరు వస్తే పనులు ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు.

ఇవీ నిబంధనలు ..

ఈ పథకం సద్వినియోగం కాకుండా అత్యంత నిరుపేదలకు, పూర్తి అల్పాదాయ వర్గాల వారికి మాత్రమే వర్తించేలా కఠినమైన నియమ, నిబంధనలు పొందపరిచారు. దేశంలో మారుమూల ప్రాంతాలు, అటవీభూములను పోడుచేసుకొని నివాసం ఉండేవారు ఈ పథకం ద్వారా విద్యుత్తు సౌకర్యం పొందాలని సూచించారు. వారి పిల్లలు విద్యకు, ఆరోగ్య సమస్యలకు చీకటి ఓ కారణం కాకూదనే సంకల్పంతో రూపొందించారు. పక్కాగృహం ఉన్నవారికి, ఆదాయ పన్ను చెల్లించే ఉద్యోగులకు, ఫ్రిజ్, ల్యాండ్‌ఫోన్ సౌకర్యం, ద్విచక్రవాహనం, ఇతర ఖరీదైన వస్తువులు, అధిక ఆదాయం మార్గాలు ఉన్న వారికి ఈ పథకం వర్తించదు. పూరిగుడిసె, రేకుల షెడ్డు ఎలాంటి కరెంట్ సౌకర్యం లేని వారికి ఇది వర్తిస్తుంది. డిసెంబర్ 2018లోపు దేశంలో ఉన్న పేదలందరికీ విద్యుత్తు సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఈ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలంటే ఆధార్‌కార్డు, రెండు ఫోటోలు అందిచాల్సింటుంది.



మాలాంటి పేదలకు ఉపయోగం...

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌభాగ్యం పథకం మాలాంటి పేదలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నేను కొన్ని సంవత్సరాలు నుంచి కరెంట్ లేక దీపం వెలిగించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాను. నాకు సొంత ఇల్లు కూడా లేదు పూరిగుడిసెలో ఉంటున్నాను. ప్రభుత్వం ఉచితంగా కరెంట్‌ను ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది.

-అన్నవేణి లస్మవ్వ, జామ్



సౌభాగ్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌభాగ్య పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి. ఈ పథకం ద్వారా పేదప్రజలకు ఉచిత కరెంట్ అందుతుంది. జిల్లాలోని అన్ని మండలాల్లో పోల్‌టు పోల్ సర్వే చేయగా 650 గృహాలకు కరెంట్ లేదని గుర్తించాం. వీరికి సంబంధించిన సర్వేలు చేసి ప్రభుత్వానికి నివేధికలు పంపించాం. ప్రభుత్వానుంచి ఆదేశాలు వస్తే తప్పకుండా వీరికి ఉచిత కరెంట్ అందిస్తాం. ఇది వరకే చాలా మందికి దీన్‌దయాళ్ గ్రామీణజ్యోతి పథకం కింద రూ. 125లకే కరెంట్‌ను అందించాం. ఈపథకం పనులు ఖానాపూర్, కడెం ప్రాంతాల్లో జరుగుతున్నాయి. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌభాగ్యం పథకం చాలా పేదలకు చాలా మంచిది.

-మధుసూదన్, విద్యుత్ డీఈ, నిర్మల్

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ -నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00	PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00	MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM	Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00	ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40	BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM	ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM	ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30	BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM	Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45	ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM	తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM	Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10	Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15	ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM	ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20				ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50	TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM	MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
				ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15	పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15	భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30	గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15	శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15	సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15	ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM	వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30	శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15	గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15	లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30	సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00	శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00	సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00	వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00	జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00		జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00	కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలైన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శీతాకాల శిబిరం





మొక్క నాటుతున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, దేవినగర్‌తండాలో చదువు- ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తున్న వలంటీర్లు

సోన్: నిర్మల్ మండలం వెంకటాపూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్ల శీతాకాల శిబిరం కొనసాగుతోంది. సోమవారం ఐదో రోజు హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. 'ఇంటికో చెట్టు ప్రగతికి మెట్టు' అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. సర్పంచ్ లక్ష్మీనారాయణరెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ పద్మ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

దేవినగర్‌తండాలో ఎన్ఎస్ఎస్ శిబిరం

సారంగాపూర్: మండలంలోని దేవినగర్‌తండాలో సోమవారం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వలంటీర్లు చదువు ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్‌చాంద్, ప్రోగ్రామ్ అధికారి శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాసర ఆలయ సమాచారం

మంగళ వాయిద్య సేవ	వేకువ జామున 3.30 నుంచి 4 గంటల వరకు
అభిషేకం	ఉదయం 4 నుంచి 5 గంటల వరకు
అలంకరణ	ఉదయం 5 నుంచి 6 గంటల వరకు
మహా హారతి	6 గంటలకు
అక్షరశ్రీకార, కుంకుమార్చన, దర్శనం, పూజలు	ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు
మహా హారతి, నైవేద్యం	మధ్యాహ్నం 12.30 గంటలకు
ద్వార బంధనం	ఒంటి గంట నుంచి 2 గంటల వరకు
అక్షరాభ్యాసాలు,కుంకుమార్చన	2 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు
మహా హారతి	: రాత్రి 7.30

పూజా టికెట్ల వివరాలు...

అభిషేకం	రూ. 200 (ఇద్దరికి అనుమతి)
అక్షర శ్రీకారం	రూ. 100
ప్రత్యేక అక్షర శ్రీకారం	రూ. 1000

వసతులు... (వంద గదులు)

తిరుమల తిరుపతి దేవస్థానం :	89 గదులు రూ.200, హాల్‌లో రెండు గదులు రూ.300	
లక్ష్మి సదనం	9 గదులు	రూ. 200
సోమ అతిథి గృహం	4 గదులు	రూ. 1200
యాదగిరిగుట్ట అతిథి గృహం	4 గదులు	రూ. 800
ద్వారక తిరుమల అతిథి గృహం	3 గదులు	రూ. 1000
వేములవాడ అతిథి గృహం	3 గదులు	రూ. 1000
రాజన్న అతిథి గృహం	2 గదులు	రూ. 1500

ముఖ్య ఫోన్ నంబర్లు...

సరస్వతీ దేవస్థాన కార్యాలయం	08752-255550
ఆలయ విచారణ కేంద్రం	08752-255503
ఆలయ ఇన్‌చార్జి ఈవో సోమయ్య	9491000656



శిశు మందిర్ పాఠశాలకు విరాళం


విరాళం అందజేస్తున్న నాగేంద్రబాబు

తానూర్ : ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు ఓ దాత సోమవారం విరాళం అందజేశారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిమిత్తం రూ. 5వేల గ్రామానికి చెందిన కౌటిక్వార్ నాగేంద్రబాబు తన తండ్రి ప్రభాకర్ జ్ఞాపకార్థం పాఠశాల కమిటీ సభ్యులకు అందజేశారు. నాగేంద్ర బాబును ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శివనాథ్, ప్రధానాచార్యులు నామాల భోజన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ ఏడాది నిర్మల్‌కు కొత్త వెలుగులు


మంత్రిని కలిసిన రాజ్య సభ సభ్యుడు కేశవ్‌రావు

మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం 2018 లో నిర్మల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, జిల్లాకు కొత్త వెలుగులు సంతరించుకుంటాయని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆకాంక్షించారు. కొత్త సంవత్సరం సందర్భంగా సోమవారం మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని హైదరాబాద్‌లో తన నివాసంలో వేదపండితులు ఆశీర్వదించారు. నియోజకవర్గం ఇప్పటికే అనేక రంగాల్లో అభివృద్ధి సాధించిందని ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గం మరింత వేగంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఉదయం హైదరాబాద్‌లో సీఎం నివాసానికి వెళ్లి మంత్రి అల్లోల నూతన సంవత్సర శుభాకాంక్షలు సీఎంకు తెలిపారు. నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షించారు. అధికారులు, ప్రజలు అన్ని వర్గాలు నియోజకవర్గ అభివృద్ధికి కలిసి రావాలని మంత్రి అల్లోల కోరారు.

క్యాంపు కార్యాలయంలో...

నిర్మల్‌టౌన్ : రాష్ట్ర గృహనిర్మాణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డిని సోమవారం యాదగిరి గుట్ట, పెద్దమ్మ గుడి, గణేశ్ ఆలయ వేద పండితులు ఆశీర్వదించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో అల్లోల కుటుంబ సభ్యులను వేద పండితులు ఆశీర్వదించారు. రాజ్యసభ సభ్యుడు కేశవరావు మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి భద్రతా సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో అల్లోల తనయుడు గౌతంరెడ్డి, కుటుంబ సభ్యులున్నారు.


మంత్రికుటుంబ సభ్యులకు ఆశీర్వాదాలు ఇస్తున్న వేద పండితులు

'నూతన' సంబురం

■ ఘనంగా 2018కి స్వాగతం
■ ఆలయాల్లో భక్తుల సందడి


అయ్యప్ప ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


నూతన సంవత్సర వేడుకల్లో యువతుల ఉత్సాహం

నిర్మల్ కల్చరర్ : జిల్లా కేంద్రంలో 2018 కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం ఉదయం నుంచే సంబురాలు చేసుకోగా అర్ధరాత్రి 12గంటలు కాగానే 2017కు వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. కేరింతలు, పటాకులు హ్యాపీ న్యూఇయర్ అంటూ కేక్‌లను కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. కొత్త సంవత్సరంలో అంతా మంచి జరగాలని సోమవారం ఉదయం నుంచే ఆయా ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలుచేశారు.

కిటకిటలాడిన ఆలయాలు..

నూతన సంవత్సరం అంతా బాగుండాలని ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. దీంతో ఆలయాలన్నీ భక్తులో కిటకిటలాడాయి.పట్టణంలోని హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయం, గండిరామన్న దత్తాసాయి ఆలయం, నందిగుండం దుర్గామాత ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. సుఖసంతోషాలతో గడపాలని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కాగా హరిహర క్షేత్రం అయ్యప్ప ఆలయంలో దాదాపు ఏడు వేల మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్నదానం చేశారు.

ఆయా మండలాల్లో సంబురాలు...

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని భైంసా,ఖానాపూర్,బాసర పట్టణాలతో పాటు అన్ని మండలాల్లో యువజన సంఘాల సభ్యులు,కాలనీలో ప్రజలు పెద్ద సంఖ్యలో సవంబురాలను జరుపుకున్నారు. డీజే బాక్సులు అమర్చి,యువకులు,యువతులు నృత్యాలను చేసి అర్ధరాత్రి 12 గంటలకు కేక్‌లను కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

ఎస్పీకి శుభాకాంక్షలు...

జిల్లాలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఎస్పీ విష్ణు ఎస్ వారియర్‌కు నిర్మల్ డీఎస్పీ మనోహర్ రెడ్డి, ఎస్‌బీ సీఐ కరీం, రూరల్ సీఐ జీవన్ రెడ్డి, కాంట్రాక్టర్ లక్కడి జగన్‌మోహన్ రెడ్డి, ఆమెడ కిసన్, మేడారం ప్రదీప్ క్యాంపు క్యారాలయంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


ఎస్పీకి శుభాకాంక్షలు తెలుపుతున్న డీఎస్పీ, పోలీసులు

బాసరలో భక్తుల సందడి


అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

బాసర : శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయం నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బాసరకు చేరుకున్నారు. భక్తులు తమ చిన్నారులకు అమ్మవారి సన్నిధిలో అక్షరశ్రీకార పూజలు జరిపించారు. ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి క్యూ కట్టారు. సుమారు 15వేల మంది వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జేసీ శివలింగయ్య దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. జేసీకి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.


ఆలయంలో బారులు తీరిన భక్తులు